భక్తిశ్రద్ధలతో తహలీల్ ఫాతేహ

అనుమసముద్రంపేట, జనవరి3, ప్రభాతవార్త :మండల కేంద్రమైన ఏఎస్‌పేట లో వెలసియున్న ప్రార్థనా దర్గా హజరత్ సయ్యద్ ఫక్రుద్దీన్ షావలి ఉరఫ్ ఫకుద్రీన్‌బాబా స్వామివారి గంధమహోత్సవంలో భాగంగా 3వరోజు ఫాతిహాను దర్గా సజ్జాదాసయ్యద్ ఆరిఫ్ హుసేన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక భక్తి కీర్తనలు పాడి ఖురాన్ ఖానీ చదివింపులు చేశారు. అనంతరం స్వామివారి సమాధికి గంధలేపనం చేసి సలాములు పాడి దువా చేశారు. అనంతరం భక్తులకు గంథాన్ని పంచిపెట్టారు. గత మూడు రోజుల నుండి జరుగుతున్న గంధమహోత్సవ కార్యక్రమాలు నేటితో ముగిశాయి. పూజారులు మహబూబ్‌బాషా, జావీద్ హుసేన్,ఆదిల్ హుసేన్, నాతీయగాయకులు సంధానిబాష, భక్తులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించండి

నెల్లూరు కార్పొరేషన్,జనవరి3,ప్రభాతవార్త నెల్లూరునగరపాలక సంస్థ సిటీ నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల పోలింగ్ కేంద్రాలను కమిషనర్ వికాస్‌మర్మత్ బుధవారం తనిఖీ చేశారు.నగర వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ కేంద్రాలను అధికారులతో కలిసి పరిశీలించిన అనంతరం కార్యాలయంలోని డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియప్రణాళికబద్ధంగా జరిగేలా కేంద్రాలో అన్ని వసతులను కల్పించాలని ఎన్నికల విభాగం అధికారులను ఆదేశించారు.ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచిం చారు.మంచినీటి సదుపాయాలు,పారిశుధ్య నిర్వహణ,మరుగుదొడ్ల ఏర్పాటు,బారికేడ్ల నిర్మాణం,మరుగుదోడ్ల ఏర్పాటు,బారికేడ్ల నిర్మాణం,మార్గ నిర్దేశక సూచికలు,విద్యుత్ సదుపాయం,వృద్ధులు,దివ్యాంగుల కోసం ప్రత్యేక వీల్‌చైర్లు,అవాంఛనీయ ఘటనలు జరగకుండా రక్షణ ఏర్పాట్లు తదితర మౌళిక వసతులను అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసేలా పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.అన్ని పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్,ఇంటర్నెట్,టెలిఫోన్‌సదుపాయాలుపరిశీలించాలని సూచించారు.పోలింగ్ కేంద్రాలకు వెళ్లే మార్గాలు,రోడ్లు,పార్కింగ్ సౌకర్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సూచిం చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ఏఈఆర్‌ఓలు,సూపర్వైజర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షన్ పెంపు కానుక పంపిణీ

నెల్లూరు అర్బన్,జనవరి 3,ప్రభాతవార్త పెంచిన వైఎస్ఆర్ పెన్షన్ రూ.3వేలు అం దించే కార్యక్రమాన్ని బుధవారం కాకినాడ రంగరాయ వైద్య కళాశాల మైదానంలో రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో పెన్షన్ పెంపు కానుక పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరినారాయణన్,డీఆర్డిఏ పిడి సాంబశివారెడ్డి,పెన్షన్ మం జూరైన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగార కలెక్టర్ పెన్షన్ దారులకు 3వేల రూపాయల పెన్షన్‌ను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం నవరత్నాలు పథకం కింద పేదల సంక్షేమానికి అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు.అందులో భాగంగా ముఖ్యమైన కార్యక్రమం వైఎస్ఆర్ పెన్షన్ కానుక అని అన్నారు.ఎలాంటి ఆసరా లేని పెద్ద వయస్సుకలిగిన వృద్ధులను,వితంతువులకు,దివ్యాంగులకు ఆరోగ్య పరిస్థితి బాగలేని వారికి తదితరులకు వైఎస్ఆర్ పెన్షన్ ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరుగుతుందన్నారు.2019నుండి ప్రతి సంవత్సరం 250రూ పెంచుతూ 2024జనవరి 1వ తేదీ నుండి 3వేల రూపాయలకు పెంచుతూ గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కాకినాడలో ప్రారంభించడం జరిగిందన్నారు.జిల్లాలోని ప్రతి మున్సిపల్,మండలాల్లో సంబంధిత శాసనసభ్యులను భాగస్వాములను చేసి పెన్షన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.వైఎస్ఆర్ పెన్షన్ లబ్ధిదారులందరికీ ఆయా మండ లాల్లో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 8వ తేదీలోపు పెన్షన్ అందచేయడం జరుగుతుందని తెలి పారు.జిల్లాలో కొత్తగా మంజూరైన పెన్షన్లతో కలుపుకని 3,19,952మందికి ప్రతినెలా 95.98కోట్ల రూ పాయల పెన్షన్ కింద అందజేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందజే యడం జరుగుతుందని,పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి కృషి చేస్తున్న వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ సిబ్బందికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేలా చర్యలు

నెల్లూరు అర్బన్,జనవరి3,ప్రభాతవార్త జిల్లాలో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పరిశీలన ప్రక్రియను పారదర్శకతతో పూర్తిచేసి స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. బు ధవారం ఉదయం కలెక్టరేట్లోని తన ఛాంబ ర్‌లో ఓటర్ల జాబితా పునశ్చరణ,ఎన్నికల ఇతర సంబంధిత అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ హరినారాయణన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2023డిశంబర్ 9వరకు సీక్వరించిన అభ్యంతరాలను 2024 జనవరి12వ తేదీ నాటికి పారదర్శకంగా పరిశీలన చేసి స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బూత్‌లెవల్ ఏజెంట్స్‌ను పూర్తిస్థాయిలో నియమిం చుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్, రాజకీయ పార్టీ ప్రతినిధులకు మరోసారి సూచించారు.ఈవిఎంలపై అవగాహన కార్యక్రమాలను నిర్ధేశించిన షెడ్యూల్ ప్రకారం అన్ని నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి లవన్న,టిడిపి ప్రతినిధి భువనేశ్వర ప్రసాద్,బి.ఎస్.పి ప్రతినిధి శ్రీరామ్,వైసీపీ ప్రతినిధి మురళీ ధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణ పనులకు ప్రజలంతా సహకరించండి

నెల్లూరు కార్పొరేషన్,జనవరి3,ప్రభాతవార్త పారిశుధ్య కార్మికుల సమ్మె చెస్తున్న సందర్భంగా నెల్లూరు నగరంలో నగరపాలక సంస్థ చేపడుతున్న పారిశుధ్యం,ఇతర అంశాలపై నెల్లూరు నగర కమిషనర్ వికాస్‌మర్మత్ బుధవారం వివరా లుతెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు గత రెండు సంవత్సరాల్లో రెండోసారి నిర్భంధం సమ్మెకు దిగార ని,ప్రస్తుత సమ్మెలో కార్మికుల ముఖ్యంగా రెండు డిమాండ్లు పెట్టారని తెలిపారు.కార్మికుల డిమాండ్లలో ముఖ్యంగా రెగ్యులర్ చేయాలన్న అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లా మని వివరించారు.సుమారు 1200మంది పారిశుధ్య కార్మికులు విధు లు నిర్వహిస్తారని,ప్రస్తుతం వారంతా సమ్మెలో ఉండటంతో నగ రంలోని పారిశుధ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించామని తెలిపారు.నరగంలో పారిశుధ్యం కొరకు 450మంది ప్రైవేటు కార్మికులను నియమించామని,ప్రతిరోజూ సు మారు 58 ట్రాక్టర్లు చెత్తను తరలిస్తున్నామని వివరించారు.రోజుకు సుమారు 240 నుండి 260టన్నుల చెత్తను నగరపాలక సంస్థ పరిధినుంచి తరలిస్తున్నామని కమిషనర్ వెల్లడించారు.కార్మికుల సమ్మె ప్రశాంత వాతావరణంలో చేసుకోవాలని,చెత్తను తరలిస్తున్న సమయంలో ట్రాక్టర్లు అడ్డుకోవడం,టైర్లను డామేజ్‌చేయ డం,ఘర్షణ పడటంలాంటి చట్ట వ్యతిరేక పనులకు దిగుతున్నారని,అలాంటి చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని కమిషనర్ స్పష్టం చేశారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

వైభవంగా అల్లూరు పోలేరమ్మ గ్రామోత్సవం

అల్లూరు, జనవరి 3 ప్రభాతవార్త అల్లూరు గ్రామదేవతైన శ్రీ పోలేరమ్మ గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అల్లూరు ఊరు ఉత్సవ కమిటీ సభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి అన్ని తానై ముందుండి గ్రామదేవతలైన శ్రీ గంగమ్మ, కళుగోళమ్మ, పోలేరమ్మ గ్రామోత్సవాన్ని మంగళవారం అర్ధరాత్రి వైభవంగా నిర్వహించారు.

ముగ్గురమ్మలకు విశేష దీపాలంకరణ, పూల అలంకరణ,బాణాసంచా శబ్దాల మధ్య పోలేరమ్మ అల్లూరు ఊరు గ్రామంలోకి ఊరేగింపుగా బయలుదేరి అమ్మవార్లలో పెద్ద అమ్మవారైన శ్రీ గంగమ్మ, కళుగోళమ్మ అక్కచెల్లెళ్ళను చూసుకునేందుకు ఉరుకుల పరుగుల మీద ఆనందంగా అల్లూరు ఊరు గ్రామంలోని నందిబొమ్మ సెంటర్‌కు చేరుకోగా ఊరేగింపుకు ముస్తాబైన గంగమ్మ, కళుగోళమ్మ, పోలేరమ్మ ఒకరు ముఖాలు ఒకరు చూసుకోకుండా ఒకరి వెంట ఒకరు అల్లూరు ఊరు గ్రామంలోకి ఊరేగింపుగా ప్రవేశించే ఘట్టాన్ని మహిళలు, అమ్మవార్ల భక్తులు పెద్ద సంఖ్యలో తిలకించారు. అల్లూరు ఊరు గ్రామంలో ఇంటి ముందుకు విచ్చేసిన అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ ఉన్నతాధికారులు, విద్యుత్ శాఖ అధికారులు పూర్తి సహకారాలు అందించారు. అల్లూరు ఊరు ఉత్సవ కమిటీ సభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి బుధవారం అర్ధరాత్రి వరకు అమ్మవార్ల ఊరేగింపును దగ్గరుండి పర్యవేక్షించి వారివారి దేవస్థానాలకు అమ్మవార్లు చేరే వరకు చర్యలు చేపట్టారు. ఈ ఉత్సవం అర్ధరాత్రి వరకు కొనసాగింది. ముగ్గురమ్మలను దర్శించుకునేందుకు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు, శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, డిఎస్ఆర్ గ్రూప్ అధినేతలు దేవిరెడ్డి బ్రదర్స్, కొండ్రెడ్డి రంగారెడ్డి, ప్రముఖ రాజకీయ నాయకులు, ఎన్ఆర్ఐలు అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతి కార్యక్రమాలో అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.

వైద్యానికి పెద్ద పీట వేసిన రాష్ట్ర ప్రభుత్వం

బుచ్చి జనవరి 3 ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ స్పష్టం చేశారు.బుచ్చిరెడ్డిపాళెంలో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నేతృత్వంలో నూతన కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. మండలానికి రెండు పిహెచ్‌సిలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. నాబార్డు,ప్రపంచబ్యాంకు నిధులతో ప్రతి మండలంలో సిహెచ్‌సిలకు కొత్త భవనాలు నిర్మాణం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రతి సచివాలయం పరిధిలో విలేజి హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భారతదేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా విలేజి హెల్త్ సెంటర్ల ద్వారా ఇంటి వద్దకే వైద్యం అందిస్తున్నామని తెలిపారు.రాబోయే రోజులలో పేద ప్రజల పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు.ప్రస్తుతం ఆరోగ్య శ్రీ ని కూడా 25 లక్షలకు పెంచడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం అటు విద్యారంగాన్ని, వైద్యరంగాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తుందని ఆయన చెప్పారు.అనంతరం కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతు సిహెచ్‌సి బిల్డింగ్ కలెక్టర్ చక్రదర్‌బాబు ఉన్నసమయంలో ఈ హాస్పటల్ భవనానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ హరినారాయణన్ చాలా మంచి కలెక్టర్ అని ప్రజలకోసం ఎల్లవేళలా తప్పిస్తుంటారని చెప్పారు. బుచ్చిరెడ్డిపాళెం సిహెచ్‌సి నూతన భవనం లో అదునాతన వసతులతో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.అలాగే విడవలూరు,మైపాడు గ్రామాలలో కూడా హాస్పటల్స్‌కి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేశారని ఆయన స్పష్టం చేశారు.బుచ్చిరెడ్డిపాళెం సిహెచ్‌సిలో మాగుంట సుబ్బరామిరెడ్డి అసంపూర్తి భవనానికి మాగుంట శ్రీనివాసులురెడ్డికి విషయం చెప్పిన వెంటనే స్పందించిన ఆయన ఎంపి నిధులు నుండి 10 లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని సిహెచ్‌సిలు,సిహెచ్‌సిలలో డాక్టర్లు,వైద్యసిబ్బంది బాగా పనిచేస్తున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో కోవూరు నియోజకవర్గం యువజన అధ్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి,డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యంరెడ్డిగోవర్ధన్‌రెడ్డి,చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, తహసిల్దారు సుధీర్, ఎంపిడిఒ నరసింహారావు, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి , టౌన్ అధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మండల అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి,కౌన్సిలర్లు కోటంరెడ్డి లలితారెడ్డి,షేక్ షకీలాబేగం, బిట్రగుంట ప్రమీలమ్మ, బెళ్లం మల్లారెడ్డి, కంఠా అనంతమ్మ, నాగరాజు,శ్రీదేవి, జొన్నవాడనాయకులు సాగర్, మురళీ,వైస్ మండలాధ్యక్షులు బాలకృష్ణా, యరటవల్లి శివకుమార్‌రెడ్డి, మోర్ల మురళీ,మోర్ల భరత్‌కుమార్, డాక్టర్ అల్లాబక్షు, పఠాన్ మహబూబాషా, శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్ యానాదిరెడ్డి,బట్టా విల్సన్, బట్టా ప్రవల్లిక, కౌన్సిరల్ రహమత్‌భాషా, మోర్ల జయంతి, చీర్ల ప్రసాద్‌యాదవ్, కోడూరు మధుసూదన్‌రెడ్డి, ఇప్పగుంట విజయ్‌భాస్కర్‌రెడ్డి,ంబాల నాయకులు దయాకర్‌రెడ్డి,శ్రీనివాసులురెడ్డి తదితరులుపాల్గోన్నారు.

దేశానికి ఒకరోల్ మోడల్ సియం జగన్మోహన్‌రెడ్డి

కావలి, జనవరి 3 ప్రభాతవార్త వినూత్న సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశానికే ఒక రోల్ మోడల్‌గా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వున్నారని రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీద మస్తాన్‌రావు తెలిపారు. కావలి ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన వైఎస్ఆర్ పెన్షన్ కానుక కార్యక్రమంలో బీద ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకుని కులమతాలకు, పార్టీలకతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాల ఫలాలు అందించిన ఘనత జగనన్ననే దక్కిందన్నారు. మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ మహిళా పక్షపాతిగా ప్రశంసలందుకున్నారన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మధ్యవర్తులు లేకుండా బటన్ నొక్కి అర్హుల ఖాతాల్లోకి జమ చేయడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు. తెలుగుదేశం పాలనలో జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే సంక్షేమ పథకాలు అందాయన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో వాలంటీర్ల ద్వారా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టారన్నారు. పేదవాళ్లు ఆర్థికంగా నిలబడుతున్నారంటే అది సియం జగన్మోహన్‌రెడ్డి వల్లే సాధ్యమైందన్నారు. బిసి కులానికి చెందిన తనను రాజ్యసభకు జగనన్న పంపారన్నారు. రానున్న ఎన్నికలలో తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గద్దెనెక్కించాలన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని మూడోసారి ముచ్చటగా గెలిపించాలన్నారు. ఎమ్మెల్యేతో కలిసి కావలి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతామన్నారు. పేదల ప్రదాత మన జగనన్న: ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేదలు పడుతున్న అవస్థల్ని చూసి వారి అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల ప్రదాతగా జగనన్న కొనియాడబడుతున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పెన్షన్ కానుక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేద పిల్లల చదువు కోసం రాష్ట్రంలో 54 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెత్తందార్లకు కొమ్ముకాశారన్నారు. నారా చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌లు కలిసి ప్రజలకు మేలు చేస్తున్న వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రజలకు మంచి జరగడం వీరిద్దరికి ఇష్టం లేదన్నారు. చంద్రబాబునాయుడు కావాలో, జగన్మోహన్‌రెడ్డి కావాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు సహకారంతో కావలి నియోజకవర్గ ప్రజలకు అండగా వుంటూ అభివృద్ధి పథం వైపు నియోజకవర్గాన్ని పయనింపజేస్తామన్నారు. కావలి నియోజకవర్గంలో 2500 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసి చూపించామన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల పేదవాళ్లు ఎంతో సంతోషంగా వున్నారన్నారు. రానున్న ఎన్నికలలో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలన్నారు. ఈ ఎన్నికలలో నెల్లూరు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యేగా తాను పోటీ చేస్తున్నామని ఆదరించి గెలిపించాలన్నారు. అనంతరం బీద మస్తాన్‌రావు, ప్రతాప్‌రెడ్డిలు పెన్షన్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, మండల ప్రత్యేకాధికారి రమేష్‌నాయక్, ఎంపిడివో కృష్ణమోహన్‌రావు, ఎంపిపి ఆలూరి కొండమ్మ, జెడ్పీటీసీ జంపాని రాఘవులు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నేతలు గంధం ప్రసన్నాంజనేయులు, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, కనమర్లపూడి వెంకట నారాయణ, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, దామిశెట్టి సుధీర్‌నాయుడు, షేక్ షాహుల్ హమీద్, నాగన్నగారి శ్రీనివాసులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కదం తొక్కిన అంగన్‌వాడీ ఉద్యోగులు.. కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా

నెల్లూరు అర్బన్, జనవరి3, ప్రభాతవార్త అంగన్వాడీలకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గతకొద్దిరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు ఎదుటధర్నా చేస్తూ ఉన్నారు. బుధవారం కూడా కలెక్టరేట్ ఎదుట భారీఎత్తున అంగన్వాడీలు మొహరించారు. ముందస్తు సమాచారం ఉండటంతో జిల్లా పోలీస్ యంత్రాంగం భద్రత దృష్ట్యా కలెక్టరేట్‌కు ఇరువైపులా రహదారులన్నీ మూసివేసి ఇనుప బార్కెట్లతో ఇనుప కంచెలతో ముందుగా మొహరించి భద్రత చేపట్టారు.ఈ ధర్నాను నినాదాలు, చప్పట్లతో,అంగన్వాడీ కార్యకర్తలు సిపిఐ,సీపీఎం మహిళా కార్యకర్తలు కలెక్టరేట్ ఎదుట కూర్చుని సాయంత్రం వరకు ఈ సమ్మె నిర్వహించారు. అంగన్వాడీలకు న్యాయం జరిగేంతవరకు ఈ సమ్మె నిర్వహిస్తూ ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.

సావిత్రిబాయి ఫూలే జీవితాన్ని ప్రతి ఉపాధ్యాయిని ఆదర్శంగా తీసుకోవాలి

బిట్రగుంట, జనవరి 3 ప్రభాతవార్త దేశంలో తొలి ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి ఫూలేని ప్రతి ఉపాధ్యాయిని ఆదర్శంగా తీసుకోవాలని మండల విద్యాశాఖాధికారిణి జయమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రమైన బోగోలులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గురువారం రామిశెట్టి వెంకట సుబ్బారావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి ఫూలే జయంతి సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఉపాధ్యాయినిలను ఆమె సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్యోతిరావుఫూలే, సావిత్రిబాయి ఫూలే జీవితాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం వుందన్నారు. వారు సమాజంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారన్నారు. సావిత్రిబాయి ఫూలే జయంతి సందర్భంగా రామిశెట్టి వెంకట సుబ్బారావు ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామిశెట్టి వెంకట సుబ్బారావు ఉపాధ్యాయులను సన్మానించడం ఎంతైనా అభినందనీయమన్నారు. ట్రస్ట్ ప్రతినిధి మెతుకు రాజేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంఇవో నరసింహారావు, గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

నేడు సిఆర్‌పాళెంలో గడపగడపకు మన ప్రభుత్వం

బిట్రగుంట, జనవరి 3 ప్రభాతవార్త బోగోలు మండలం చెన్నారాయునిపాళెం పంచాయతీలో గురువారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావులు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొంటారని వైసిపి మండల కన్వీనర్ యం.వీరరఘుయాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

దర్గా నిర్మాణానికి రూ.70 వేలు విరాళం అందజేసిన పసుపులేటి

కావలి రూరల్, జనవరి 3 ప్రభాతవార్త కావలి రూరల్ మండలం సర్వాయపాళెంలోని శ్రీ హజరత్ నాగూర్ మీరా సాహెబ్ దర్గా నిర్మాణానికి బుధవారం పసుపులేటి సుధాకర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ 70 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు పసుపులేటి సుధాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రైతులకు సకాలంలో ఎరువులు అందించేలా దృష్టి



కోవూరు, జనవరి 3 ప్రభాతవార్త : కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో ఉన్న మండల వ్యవసాయాధికారులు వారి వారి మండలాల్లో ఉన్న ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత పేర్కొన్నారు. కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధవారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన మండల వ్యవసాయాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఎరువుల దుకాణాల ముందు ఏయే ఎరువులు ఎంతమేర స్టాక్ ఉన్నాయి అనే ఎరువులను తప్పనిసరిగా నోటీసు బోర్డులో నమోదు చేయాన్నారు. ముఖ్యంగా ఏ రోజు చేపట్టిన అమ్మకాలను ఆ రోజే ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా తగు చర్యలు తీసుకునేలా ఎరువుల దుకాణాల యాజమానులను ఆదేశించాలన్నారు. అదేవిధంగా రైతు భరోసా కేంద్రాల్లో ఉన్న ఎరువుల స్టాక్ రిజిస్టర్‌ను కూడా ఎప్పటికప్పుడు తనిఖీ చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడా కూడా రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో మండల వ్యవసాయాధికారులు ఇందిరావతి, కృష్ణయ్య, లక్ష్మి, సురేంద్రరెడ్డి, ప్రయోగశాల ఇన్‌చార్జి వ్యవసాయాధికారిణి శైలజకుమారి, ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా ప్రారంభమైన క్రికెట్ పోటీలు

కోవూరు, జనవరి 3 ప్రభాతవార్త : కోవూరులోని కొత్తూరు గ్రామంలో ఉన్న కేఎస్ఎన్ కళాశాల క్రీడా ప్రాంగణంలో బుధవారం ఆదుదాం ఆంధ్ర క్రీడలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. మొత్తం మండలంలో కేఎస్ఎన్ కళాశాల, శ్రీనివాస డిగ్రీ కళాశాల, వేగూరు జిల్లా పరిషత్ క్రీడా ప్రాంగణంలో ఈ పోటీలను ప్రారంభించారు. ఫిజికల్ డైరెక్టర్లు రమే ష్‌బాబు, డెలీలా, పీఈటీలు వెంకటసుబ్బమ్మ, జాన్సన్, సాయితేజ, నాగరాజులు ప్రత్యేకంగా క్రీడాకారులను ఉత్తేజపరిచేలా తగు చర్యలు తీసుకుంటున్నారు. ఈ పోటీలను మండల విద్యాశాఖ అధికారి రహీమ్ పరిశీలించారు. ఈ పోటీల్లో మహిళలు సైతం ఉత్సాహంగా పాల్గొనడం గమనార్హం. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్, తదితరులు ఉన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

అల్లూరు, జనవరి 3 ప్రభాతవార్త జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అల్లూరు బోర్డు స్కూలు నందు బుధవారం కమిషనర్ ఫణికుమార్, పంచాయతీ ఇవో వరప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరంలో పెద్ద సంఖ్యలో రోగులను వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ నవీన్‌కుమార్, రవిబాబు, మేఘన, గాయత్రి, అల్లూరు సచివాలయ 2 పంచాయతీ సెక్రటరీ పెనుగొండయ్య, నాగేశ్వరరావు, డిజిటల్ అసిస్టెంట్ అనిత, వాలంటీర్లు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

సావిత్రిబాయ్ పూలేకి ఘన నివాళి అర్పించిన బి.టి.ఎ సంస్థ

ఉదయగిరి,జనవరి3,ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని వెంగల్‌రావునగర్ హైస్కూల్లో సావిత్రిబాయ్ పూలే జయంతిని ఎంఈవో తోట శ్రీనివాసులు,స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు షేక్.నూర్‌జహాన్ ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థినీ విద్యార్థులచేత ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా నూర్‌జహాన్ మాట్లాడుతూ మహిళా అభ్యుదయం కోసం అహర్నిశలుశ్రమించి వారి విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మహోన్నత మూర్తిఅని కొనియాబారు.విద్యార్థినీ విద్యార్థులు ఆమె జీవిత చరిత్రను తెలుసుకుని అందుకు అనుగుణంగా తమ జీవితాలను మలుచుకోవాలని సమాజ అభివృద్ధికి ప్రతిఒక్కరూ తోడ్పడాలని రాబోయే తరానికి సామాజిక బాధ్యత కలిగే విధంగా మనం నడుచుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమం బిటిఎ ఆధ్వర్యంలో నిర్వహించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నూర్‌జహాన్‌ను ఉపాధ్యాయురాలు షబానా,కౌసార్,ప్రణీత,మహిళా టీచర్లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జ్యోతి శ్రీనివాసులు,కె.సి మాలకొండయ్య,నాగేశ్వరరావు,వెంగల రావు,సిద్దిక్,రఫీ,భగవాన్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో గ్రామసభ నిర్వహించిన సర్పంచ్ పావులూరి సాంబ్రాజ్యం

ఉదయగిరి,జనవరి3,ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని బిట్-1 సచివాలయంలో గ్రామసభ కార్యక్రమాన్ని ఉదయగిరి సర్పంచ్ పావులూరి సాంబ్రాజ్యం అధ్యక్షతన నిర్వహించారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం అవ్వ,తాతలకు ఇచ్చే పెన్సన్‌ను 3వేల రూపాయలకు పెంచడం హర్షించదగ్గ విషయమని తెలిపారు.ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన సీఎం జగన్మోహన్‌రెడ్డి మునుముందు రోజుల్లో కూడా ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలు చేపడతారని ఈ సందర్భంగా తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పులపాలైందని తెలుగుదేశం పార్టీ వారు చేస్తున్న అసత్య ప్రచారం కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ఇచ్చిన సమాధానానికి చెంపపెట్టు అని తెలిపారు.వక్స్‌బోర్డు డైరెక్టర్ షేక్.యస్దాని మాట్లాడుతూ జగన్ మీద బురదచల్లే కార్యక్రమాలను ఇకనైనా టిడిపి పార్టీవారు మానుకోవడం మంచిదని హితవు పలికారు.కాగ్ నిబంధనలకు లోబడి వైసీపీ ప్రభుత్వం అప్పులు చేసిందని తెలుగుదేశం పార్టీ హయాంలో ఉన్న అప్పులకంటే ఇది తక్కువ అని ఒక పక్క కేంద్రప్రభుత్వం స్పష్టం చేస్తుంటే టిడిపి నాయకులు మాత్రం తమ సొంత నివేదికలను ఏర్పాటు చేసుకుని ప్రజలకు అబద్దాలు చెబుతున్నారని తెలిపారు.ఉదయగిరి సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గ్రామ సభకి ప్రభుత్వ అధికారులు గానీ,వాలంటీర్లు గానీ రాకపోవడం గమనార్హం.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముర్తుజా,ఉప్పుటూరి హరి,ఉప్పుటూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విఆర్ఏల ధర్నా సందర్భంగా తహశీల్దార్‌కు వినతిపత్రం

ఉదయగిరి,జనవరి3,ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఈనెల 5వ తేదీన మంగళగిరి ఆఫీస్ నందు ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ ధర్నాలో రాష్ట్రస్థాయి గ్రామ రెవెన్యూ సహాయకులందరూ పాల్గొంటున్నట్లు తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా విఆర్ఏల సంఘం అధ్యక్షులు ఆర్.దుగ్గయ్య మాట్లాడుతూ రాష్ట్ర కమిటీపిలుపు మేరకు సమస్యల పరిష్కారం కోసం జనవరి 5వ తేదీన ఉదయం నుండి సాయంత్రం వరకు మంగళగిరి సిసిఎల్ ఆఫీస్ నందు శాంతియూతంగా ధర్నా నిర్వహించబోతున్నామని తెలిపారు.పే స్కేల్ అమలు,విఆర్ఎల ప్రమోషన్,ప్రభుత్వం ప్రకటించిన డిఎ విడుదల,విఆర్ఏలను రెగ్యులర్ చేయాలి తదితర ముఖ్యమైన డిమాండ్లతో తాము ఈ కార్యక్రమాన్ని చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంద్ల లింగయ్య,షేక్.ఫరీద్,రాపల్లి వెంగయ్య,హజరత్,శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

మాతృత్వ పెర్టిలెటీ సెంటర్ వారి ఉచిత వైద్యశిబిరం

బుచ్చి జనవరి 3 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలో ఈనెల 7 వ తేది పాత చేపల మార్కెట్ వద్ద వున్న షాది మంజిల్‌లో మాతృత్వ ఫెర్టిలిటీ సెంటర్ వారు ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనేక కారణాల వల్ల పిల్లలు లేని వారికి డాక్టర్ వై. పద్మలత (పెర్టిలిటి స్పెషలిస్టు), డాక్టర్ జి. లక్ష్మీ (పెర్టిలిటీ స్పెషలిస్టు) పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈవైద్యశిబిరంలో ఉచితంగా ఒపి చూడడంతోపాటు అవసరమైన వారికి అల్ట్రాసౌండ్ మరియు సెమెన్ అనాలసిస్ పరీక్షలు చేస్తారని తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ఘనంగా జ్యోతిసాయిత్రి బాయిపూలే 193 వర్ధంతి

బుచ్చి జనవరి 3 ప్రభాతవార్త భారతదేశంలో మొదటి ఉపాధ్యాయురాలు క్రాంతి జ్యోతి సాయిత్రిబాయి పూలే 193 వ జయంతి కార్యక్రమాన్ని డాక్టర్ చీదరాల చెన్నయ్య ఆధ్వర్యంలో నారాయణపురం స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు స్త్రీ విద్యకై కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి,కుల మతాలకు అతీతంగా పాఠశాలలు నడిపి ప్రపంచమే ఇల్లు చేసుకొని అనాథ,అక్రమ సంతానాన్ని బిడ్డలు ఆదరించిన సామాజిక విప్లవ మాతృమూర్తిగా ఆమె త్యాగాన్ని కొనియాడి నివాళులర్పించారు. సాయిత్రి బాయి పూలే జీవిత చరిత్ర పుస్తకాలను ఆహుతులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయురాలు తుమ్మల కల్పన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ పెన్షన్ పంపిణీ

సైదాపురం, జనవరి 3, ప్రభాతవార్త మండల పరిధిలోని లింగసముద్రం గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న తోకలపూడి గ్రామంలో జడ్పీటీసీ సభ్యులు చిత్తలూరు పోలయ్య వృద్ధులకు వైఎస్సార్ పెన్షన్ బుధవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత ఆయనదేనని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నూటికి నూరుశాతం సంతృప్తి స్థాయిలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కొత్త పెన్షన్లు మంజూరు అయ్యాయని అన్నారు.

సావిత్రిబాయి ఫూలే ఉపాధ్యాయులకు స్ఫూర్తి

కావలి రూరల్, జనవరి 3 ప్రభాతవార్త సావిత్రిబాయి ఫూలే ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని కావలి మండల విద్యాశాఖాధికారులు బి.గోవిందయ్య, సి.హెచ్.వెంకట సుబ్బయ్యలు తెలిపారు. కావలి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కావలి మండలంలోని సీనియర్ మహిళా ఉపాధ్యాయినీలను దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యాశాఖాధికారులు గోవిందయ్య, వెంకట సుబ్బయ్యలు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదట బాలికల కోసం పాఠశాలలు స్థాపించి విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఈనాటి అనేక పథకాలకు ఆమె గతంలోనే పునాదులు వేశారని వాటిలో మధ్యాహ్న భోజన పథకం ఒకటని తెలిపారు.సావిత్రిబాయి ఫూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎ.సుదర్శనం, బి.వెంకటేశ్వర్లు, రఘు, బి.మధునాధరెడ్డి, మధుసూదన్, ఖాదర్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి వైసీపీ పాలనలోనే

కోవూరు, జనవరి 3 ప్రభాతవార్త :రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా అభివృద్ధి, సంక్షేమంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని గ్రామ సర్పంచ్ శ్రీదేవి తెలిపారు. కోవూరు మండలం పాటూరు గ్రామ పంచాయతీ కొత్త కాలనీలో సిమెంట్ రోడునడ లేక ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఇటీవల ఈ ప్రాంతంలో పర్యటించిన కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి దృష్టికి వచ్చింది. ఇ ందుకు ఆయన స్పందించి ఈ ప్రాంతంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు పూజా కార్యక్రమాలతో రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు సుబ్బరాయుడు, వైసీపీ నాయకులు ప్రసాద్, మధుసూదన్‌రెడ్డి, ఉన్నారు.

ఎరువులు ఎక్కువ ధరకు విక్రయిస్తే చర్యలు తప్పవు

కోవూరు, జనవరి 3 ప్రభాతవార్త : కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డవిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో ఎరువులు విక్రయించే దుకాణదారులు రైతులకు సంబంధించిన ఎరువులను ప్రభుత్వం నిర్దేశించిన ధర కన్నా అధికంగా విక్రయిస్తే అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కోవూరులోని పలు ఎరువుల దుకాణాలను బుధవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ప్రతి ఎరువుల డిపో ముందు స్టాక్ వివరాలు, వాటి ధరలను తప్పక నమోదు చేయాలన్నారు. అదేవిధంగా స్టాక్ రిజిస్టర్‌కు.. ఉండే ఎరువులకు ఎటువంటి తేడాలు ఉండరాదన్నారు. రైతులు ఎవరైనా షాపుల మీద ఫిర్యాదు చేస్తే అటు వంటి షాపులపై చట్టపరమైన చర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ పరిశీలనలో ఆమె వెంట మండల వ్యవ సాయాధికారిణి ఇందిరావతి ఉన్నారు.

స్పందన లేని ప్రతి అడుగు ప్రజలకోసం

కోవూరు, జనవరి 3 ప్రభాతవార్త : కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి బుధవారం కోవూరు పట్టణ పరిధిలోని శాంతినగర్‌లో ప్రతి అడుగు ప్రజల కోసం పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను గురించి ప్రజలకు వివరిస్తూ పర్యటిస్తున్నా ప్రజల్లో మాత్రం ఈ పర్యటనపై ఎటువంటి స్పందన లేకపోవడం గమనార్హం. దీనికి ప్రధాన కారణం ఇప్పటికే వైసీపీ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పథకాలను వలంటీర్ల ద్వారా ప్రజల ముందుకే అందజేయడమే కాకుండా వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే వైద్య సేవలు, దీంతో పాటు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రతి ఇంటికి స్వయంగా వైద్యులే వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం పట్ల ప్రజల్లో మంచి స్పందన వస్తోంది. దీనికి తోడు కోవూరులో తెలుగుదేశం పార్టీలో ఉన్న వర్గబేధాల కారణంగా ఆశించిన మేర నేతలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనకపోవడం విశేషం.

పాడి రైతులు టీకాలు సద్వినియోగం చేసుకోవాలి

వేగూరు (కోవూరు,) జనవరి 3 ప్రభాతవార్త : కోవూ రు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం గాలికుంటు టీకాలను సం బంధిత గ్రామాల్లో ఉన్న ఆర్‌బీకేల్లో పనిచేస్తున్న పశు సహాయకులు ఈ టీకాలు వేసే కార్యక్రమాలన్నియు ద్వప్రాతిపదికన చేవడుతు న్నారు.:గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా పాడిరైతులు ఈ సీజన్‌లో వచ్చే వ్యా ధులపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని పాడి రైతులు ఈ వ్యాధి నిరోధక టీకాలను తప్పని సరిగా తమ పశువులకు వేయించుకోవాలని వేగూరు పశు వైద్యాధికారిడా క్టర్ షబానా తెలిపారుహించారు. ఈ సంఁర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని సచి వాలయాల్లో పశు సంవర్ధకశాఖకు సంబంధించి పశు సహాయకులు ఉన్నారని, పాడి రైతులకు ఏమైనా సమ స్యలు ఉంటే వారికి తెలియజేయాలన్నారు. అదేవిధంగా అత్యవసర సమయాల్లో 1962 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి పశు అంబులెన్స్ సేవలను కూడా వారు ఉపయో గించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు సహా యకులు, రైతులు ఉన్నారు.

రెండో రోజు ఉత్సాహంగా పోలీసు గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్

నెల్లూరు క్రైమ్, జనవరి 4, ప్రభాతవార్త స్థానిక పోలీసు కవాత్తు మైదానంలో జరుగుతున్న పోలీసు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ పోటీలు రెండో రోజు నువ్వా నేనా అన్నట్లు క్రీడాకారుల మధ్య రసవత్తరంగా సాగుతున్నాయి. ఈ పోటీలకు హాజరైన ఎస్పీ డాక్టర్ కే.తిరుమలేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసు శాఖలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, దేహదారుఢ్యం కలిగి ఉండటం చాలా ముఖ్యమన్నారు. పోలీసు శాఖలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. సమన్వయంతో పనిచేస్తే ఎంతటి కష్టమైనా పనినైనా సులభంగా ఎదుర్కొని విజయం సాధించవచ్చని సూచించారు. క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ నైపుణ్యత, ప్రతిభను చాటుతున్నారని కొనియాడారు. ఈ పోటీలు గురువారం ముగియనున్నాయి. రెండో రోజు 100 మీటర్స్ ఉమెన్ ఫైనల్స్, టగ్ ఆఫ్ వార్, క్రికెట్, డిస్కస్‌త్రో, హాకీ, వాలీబాల్, కబడ్డీ, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, మహిళలకు కేరంబోర్డు, షటీల్, హై జంప్, లాంగ్ జంప్, షాట్‌ఫుట్, డిస్కస్‌త్రో, జావెలిన్‌త్రో తదితర విభాగాల్లో పోటీలు జరిగాయి.

పెరిగిన పింఛన్లు అందజేత

నెల్లూరు సిటీ, జనవరి 3, ప్రభాతవార్త : పింఛన్ల పెంపు ఉత్సవాల్లో భాగంగా నెల్లూరు నగరంలోని సంతపేట ఈద్గామిట్ట వద్ద 49,50వ డివిజన్లకు సంబంధించిన పింఛన్‌దారులకు నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనిల్ కుమార్ పెంచిన పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి నెల వాలంటీర్లు లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లను అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో 38 లక్షల మందికి పింఛన్లు అందించేవారని, జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత పార్టీలకు అతీతంగా 66 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛన్ అంచెలంచెలుగా పెంచి నేడు మూడు వేల రూపాయలు వరకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు వందవాశి రాజేశ్వరి, పొట్లూరి రామకృష్ణ ఆచారి, గుంజి జయలక్ష్మి, షేక్ అస్మ, ఏపీ ఆగ్రో డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరక్టర్ కొణిదల సుధీర్, ముస్లిం మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు షేక్ సిద్దిక్, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నన్ను ఎమ్మెల్యేగా గెలిపించండి

నెల్లూరు, జనవరి 3, ప్రభాతవార్త- వైద్యం : రూరల్ నియోజకవర్గం నుండి మరోసారి నేను తెలుగుదేశం పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రూరల్ నియోజకవర్గం పరిధిలోని ఎస్ ఈ(ఆర్‌అండ్‌బి) కార్యాలయం నుండి ఒంటరిగా కార్యక్రమాన్ని శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. ఎస్ ఈ (ఆర్‌అండ్‌బి) కార్యాలయంలో ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ సైకిల్ గుర్తింపు ఓటు వేసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించాలని శ్రీధర్‌రెడ్డి కోరారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

సైదాపురం, జనవరి 3, ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని వెంకటగిరి నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జీ ఎస్ఎస్ఆర్ నాయుడు తెలిపారు. మండల పరిధిలోని గిద్దలూరు, ఊటుకూరు గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అధికారులు బుధ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఎస్ఎస్ఆర్ నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై ఆయన ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చీకట్లో స్వీటు రాజకీయాలు చేస్తున్న ఆనం

రావూరు, జనవరి 3 ప్రభాతవార్త : వెంకటగిరి నియోజకవర్గం ఏమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి రాత్రి వెళ్లో చీకట్లో స్వీటు రాజకీయాలు చేస్తున్నారని తిరుపతి జిల్లా వైయస్ఆర్‌సిపి ఆధ్యక్షుడు,రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్,వెంకటగిరి నియోజకవర్గ వైయస్ఆర్‌సిపి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అన్నారు.బుదవారం రావూరులోని మండల ప్రజాపరిషత్ కార్యలయం ఆవరణలో నిర్వహించిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నికల సమయంలో చెప్పిన హామీలే కాకుండా చెప్పని హామీలు కూడా ఎన్నో ప్రజలకు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. అటువంటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కూడా 2019 ఎన్నికలలో ఆనం ను నమ్మి ఆయనకు పార్టీ టిక్కెట్ ఇచ్చారన్నారు. ప్రజలు జగన్‌మోహన్ రెడ్డిపై నమ్మకంతో ఆయనను గెలిపిస్తే ఆయన సొంత ఎజెండాతో నిరంతరం పార్టీపై విమర్శలు చేశారన్నారు. దీంతో 2022 డిసంబర్ నెలచివరిలో తనను ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్తగా నియమించారన్నారు. అప్పటి నుండి తాను ఇప్పటి వరకు వెంకటగిరి నియోజకవర్గంలో 76 వేల ఇళ్లకు ఇప్పటి వరకు వెళ్లి వారికి ప్రభుత్వం చేసిన మంచిని వివరించి ఇంకా వారికి ఎమి కావాలో తెలుసుకోని వాటిలో కొన్నింటిని పరిష్కరించానని మరి కొన్ని త్వరలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. దీంతో ఈ ఏడాది జరగబోయే ఎన్నికలలో వైయస్ఆర్‌సిపి అభ్యర్థిగి వెంకటగిరి నియోజకవర్గం నుండి తానే పోటి చేస్తున్నానని తెలిపారు. ప్రజలందరూ తనను ఆశీర్వదించి ఓటు వేసి తనను గెలిపించి తద్వారా ముఖ్యమంత్రిగా తిరిగి వైఎయస్ జగన్‌మోహన్ రెడ్డిని చేయాలని కోరారు.పార్టీ నుండి సస్పెండ్ చేసిన నేత ఆత్మకూరు నుండా లేక నెల్లూరునా, సర్వేపల్లినా, వెంకటగిరినా ఎక్కడి నుండి పోటీ చేస్తారో ఆయనకే స్పష్టత లేదు అని తెలిపారు. జిల్లాలో పార్టీ నుండి సస్పెండ్ అయిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టిడిపిలో నెల్లూరు ఇన్‌చార్జ్‌గా వున్నారని, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారని ఈ ఏమ్మెల్యే మాత్రం ఏ పార్టీలో వున్నాడో తెలియదన్నారు. అయితే ఆయన నియోజకవర్గంలో ధైర్యంగా అడుగుపెట్టలేక కోంత మంది చేత రాత్రి వెళ్లో నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులకు,నాయకులకు స్వీటు బాక్సులు,క్యాలెండర్లు పంపిణీ చేస్తూ,రాత్రి వెళ్లో పోస్లు చేస్తూ మీరంతా నావారేనంటు మభ్య పెడుతున్నట్లు ఆరోపించారు. ప్రతి పక్ష పార్టీలు కూడా ఇటువంటి వారిపై ఆలోచన చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాపూరు సర్పంచ్ భూపతి జయమ్మ, మాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి, మండల పార్టీ ఆధ్యక్షుడు పాపకన్ను దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు బత్తిన పట్టాభి రామి రెడ్డి,పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డి,జెసిఎస్ కన్వినర్ దంటోలు లక్ష్మీనారాయణ రెడ్డి, పలువురు యంపీటీసిలు,గ్రామ సర్పంచ్‌లు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు,వైసిపి నాయకులు వున్నారు.

పెట్రోల్ బంకులో వసతులు నిల్

వరికుంటపాడు,జనవరి 3,ప్రభాతవార్త : పెట్రోల్ బంకులో నిబం ధన లు పాటించకుండా వినియోగదారులకు అందుబాటులో ఉండాల్సిన వివిధ రకాల వసతులు నామమాత్రంగా ఉన్నాయనీ రాష్ట్ర వినియో గదారుల ఫోరం ఎగ్జిక్యూటివ్ మెంబర్ చల్లగాలి వెంకట్‌మోహన్ విమర్శించారు.బుధవారం స్థానిక మండల కేంద్రంలోని హిందుస్థాన్ పెట్రోలియం బంకును ఆ సంస్థ సభ్యులు పరిశీలించి,తగిన వసతులు లేకపోవడాన్ని గుర్తించారు. ఈ బంకులో గాలీ నింపే ఫ్రీ ఎయిర్ మిషన్ అందుబాటులో లేదని,మరుగుదొడ్ల లో పరిశుభ్రత లేదని,మంచినీరు అందనంత ఎత్తులో ఉంచారనీ కనీసం సూచిక బోర్డులు లేవని విమర్శించారు.సంబందిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలనీ కోరారు.ఈ కార్యక్రమములో మండల అధ్యక్షులు డి.మహేష్,ప్రధాన కార్యదర్శి పి.మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

నేడు పించన్ల పంపిణీ కి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి రాక

వరికుంటపాడు,జనవరి 3,ప్రభాతవార్త : వైకాపా ప్రభుత్వం అవ్వతాతలకు అందించే పించన్లను 3 వేలకు పెంచడంతో పాటు ,నూతల పించన్ల ను మంజూరు చేయడంతో ,ఆ పించన్ల పంపిణీ ని పండుగ వాతావరణంలో అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక కార్యాక్రమానికి ముఖ్య అథిధిగా ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి రానున్నరనీ మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు తెలిపారు.గురువారం ఉదయం 11 గంటలకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఈ కార్యక్రమము జరుగుతుందని ,కావున మండలంలోని పించన్‌దారులు,నూతనంగా పించన్లు మంజూరైన వారు ఈ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.అలాగే వైకాపా నేతలు,కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు కోరారు.

రాజగోపాల్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తాం

వింజమూరు ,జనవరి3,ప్రభాతవార్త : ఉదయగిరి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపుకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తామని మండల ఉపాధ్య క్షుడు ఆనంగి రమణయ్య సోదరులు , కుటుంబ సభ్యులు స్పష్టం చేశారు. మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని ఆనంగి సోదరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆనంగి రమణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జ గన్మోహన్‌రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఈరాష్ట్రంలో చేపడుతూ ప్రజల హృదయాల్లో నిలిచాడన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి కుటుంబం అంటేనే జగన్మోహన్‌రెడ్డి తన కుటుంబంగా భావిస్తారన్నారు. అలాంటి కుటుంబానికి చెందిన మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నేడు ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనేందుకు సన్నద్ధమవుతున్న సందర్భంలో వింజమూరు మండలంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ఆనంగిరాజేష్, వార్డు సభ్యులు ఆనంగి సురేష్, వైసిపి సీనియర్ నాయకులు ఆనంగి కృష్ణయ్య, ఆనంగి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ హక్కుల తొలి గొంతుక సావిత్రిభాయి పూలే

వింజమూరు ,జనవరి3,ప్రభాతవార్త :అసమానతల సమాజంపై ధిక్కార స్వరమై స్త్రీ హక్కుల తొలి గొంతుకగా సావిత్రిభాయి పూలే నిలిచారని వింజమూరు బాలుర ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హె చ్. మాలకొండయ్య పేర్కొన్నారు. బుధవారం సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల మహిళా ఉపాధ్యాయురాలిని సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్రలో 1831న ఒక సామాన్య రైతు కుటుంబంలో సావిత్రిభాయి పూలే జన్మించి 1840లో జ్యోతిరావ్ పూలేను వివాహమాడిందన్నారు. అప్పటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నిరక్షరాస్యురాలైన సావిత్రిభాయి పూలేకు ఆమె భర్త జ్యోతిరావ్ పూలే మొదటి గురవన్నారు. ఇంట్లోనే విద్యావంతురాలై ఉపాధ్యాయ శిక్షణ పొంది అట్టడుగు వర్గాల వారి జీవితాల్లో వెలుగునింపేందుకు కృషి చేసిన దంపతులు జ్యోతిరావ్‌పూలే, సావిత్రిభాయి పూలేనన్నారు. ఒకప్పుడు మన దేశంలో ఆడపిల్లల చదువు నిషేదమన్నారు. కానీ ఇప్పుడు మొత్తం మహిళా జనాభాలో 77శాతం అక్షరాస్యులేనన్నారు. దీనికి ముఖ్య కారణం తొలిమహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలేనన్నారు. అట్టడుగు వర్గాల జీవితాల్లో వెలుగు నింపేందుకు విశేష కృషి చేశారన్నారు. బాల్యవివాహాలకు, మూఢనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా వితంతు పునర్వివాహం కోసం అసమాన వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపారన్నారు. అలాంటి గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిభాయి పూలేనన్నారు. ఆమె ఆదర్శాలను ఆచరణగా తీసుకొని పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానించిన చైర్‌పర్సన్

బుచ్చి జనవరి 3 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని రైన్‌బో స్కూల్‌లో జ్యోతి సావిత్రబాయి పూలే 193 జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె సాయిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతు మహిళలు కూడా చదువుకోవాలని మొట్టమొదట స్త్రీ విద్యకై కృషి చేసిన తొలి మహిళా అని కొనియాడారు.నేటి బాలబాలికలు ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క రు చదువుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 5 మందికి ఉపాధ్యాయురాళ్ళను శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు భీమతాటి వెంకటరమణయ్య, పాఠశాల కరస్పాండెంట్ టి.చిట్టిబాబు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓడిపోయి అలిసిపోయా -ఈ సారి గెలిపించండి

మనుబోలు,జనవరి 3,ప్రభాతవార్త : ఇదే నియోజకవర్గంలో పోటి చేసి పలు సార్లు ఓడిపోయి అలసిపోయానని రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలనీ రాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.మండలంలోని వెంకన్నపాళెం గ్రామంలో బుధవారం సాయంత్రం బాబు స్యూరిటి- భవిష్యత్తు గ్యారెంటి కార్యక్రమములో భాగంగా గ్రామంలో పర్యటించి దళితవాడ సెంటర్ లో ప్రసంగించారు.నేను మీ ఇంటి బిడ్డనని,మీ కుటుంబ సభ్యుడినని ఈ సారి నన్ను గెలిపించాలనీ సోమిరెడ్డి వేడుకున్నారు.ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు రైతు భరోసా క్రింద 20 వేలు,ఆడపడుచులకు 18 పై బడి 60 సంవత్సరాలలోపు వారికి 18 వేల రూపాయలు,మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం,ప్రతి కుటుంబానికి సంవత్సరానికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్‌లు అందజేస్తామన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు,బస్సు చార్జీలు విపరితంగా పెరిగా యని విమర్శించారు.తెల్లరాయి అక్రమ రవాణాను అడ్డుకుంటే మంత్రి తనపై రౌడిలతో దాడి చేయించే ప్రయత్నం చేశారని ఆరోపించారు.నెల్లూరు లో శాంతియుతంగా నిరసన చేస్తే తన పై,ఆనం రామనారాయణరెడ్డి,కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పైన కేసులు పెట్టించారనీ తెలిపారు.తన పై ఇప్పటి వరకు 9 కేసులు బనాయించారనీ అన్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలో నేరాలు గోరాలు ఎక్కువైపోయాయనీ,కడప జిల్లా లో కూడా ఇలాంటి పరిస్థితి లేదన్నారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 200 కోట్ల రూపాయలు అవినీతి కి పాల్పడినట్లు ఆరోపిస్తూ జైలు లో పెట్టారనీ,2 వేల కోట్ల నుండి 8 వేల కోట్ల వరకు తెల్లరాయి అక్రమాలకు పాల్పడిన మంత్రి ని ఎన్ని సంవత్సరాలు జైలులో పెట్టాలని విమర్శించారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి ,సీనియర్ నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య,ఆ గ్రామ పార్టీ నేతలు మేదరమెట్ల హనుమంతనాయుడు,పాజుల్ల జగన్‌మోహన్‌రెడ్డి, యం.సోమశేఖర్ నాయుడు,పి.మాధవరెడ్డి,యం.శ్రీధర్ నాయుడు,పి.గోపినాధ్‌రెడ్డి,శ్రీపతి మస్తానయ్య,పి.అచ్చయ్య,టి.శీనయ్య,ఎస్ శీనయ్య,వచ్చిపాల రామిరెడ్డి,నూనె లక్ష్మయ్య,వెంకటరమణారెడ్డి, మనుబోలు టౌన్ అధ్యక్షులు సాని వెంకటరమణయ్య,కలికి రమేష్‌రెడ్డి,శివుడు రాజాగౌడ్,రాయపాటి కిరణ్‌కుమార్,చిట్టిబాబు,పూండ్ల దశధరామిరెడ్డి,షేక్ అమీర్ భాష,మానుగుంట సుధాకర్‌రెడ్డి,కసిరెడ్డి సునీల్‌రెడ్డి,మహేంద్ర,వల్లగిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను అందించడం జగన్మోహన్‌రెడ్డి వల్లే సాధ్యం

కొడవలూరు జనవరి ప్రభాతవార్త: పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం ఒక్క జగన్మోహన్‌రెడ్డి వల్లే సాధ్యం అని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి వెల్ల డిం చారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పెన్షన్‌దారులకు విడతల వారిగా అందిస్తున్న పెన్షన్‌ను, ఈ నెల జనవరి నుండి 3వేల రూపాలయలకు పెంచడం జరిగిందన్న విషయం తెలిసిందే, అం తేకాక నూతన పెన్షన్‌దాకెల పెన్షన్, విద్యార్థులకు ట్యాబులు, పొదుపు మహిళలకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని కొడవ లూరు మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం నం దు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా అయన చేతుల మీదగా నూతన పెన్షన్‌దాకెల 3వేల రూపాయల పెన్షన్, విద్యార్థులకు ట్యాబులు, పొదుపు మహిళలకు చెక్కుల పంపిణీ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ పేదింటి బిడ్డలకు ఇంగ్లీషు మీడియం,ట్యాబులు అవసరం లేదంటున్నారు ఎల్లో మీడియా, అంతేకాక విద్యార్థులు ట్యాబుల వల్ల పిల్లలు విద్యకు దూరం అవుతున్నారు అని పిచ్చి రాతలు వ్రాస్తున్నారు అని తెలిపారు. పేదింటి బిడ్డలు, విద్యాలో పైకిరావాలనే ఉదేశంతో ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి " మీ మేనమామగా " నాడు నేడు పథకం కిందా ప్రభుత్వ పాఠశాలలను రూపురేఖలు మార్చిన ఘనత ఒక్క జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇది చంద్రబాబుకు అయన దత్తపుత్రుడుకు ఒర్వలేకపో తున్నారు అని పేర్కొన్నారు. మెనిఫేస్టోలో పెట్టిన విధంగా విడతల వారిగా పెన్షన్ పెంచడం జరుగు తుందని చెప్పిన మాటను, మాట తప్పకుండా పెన్షన్‌ను రూ3వేలు చేశామన్నారు. ఇది ఒక్క జగన్మోహన్‌రెడ్డి వల్లే సాధ్యం అని వెల్లడించారు. కొడవలూరు మండలంలో నూతనంగా మంజూరు చేసిన పెన్షన్ 117 అని తెలిపారు. అంతేకాక మండలంలో 6854 పెన్షన్లు ఇస్తున్నామన్నారు. అదేవిధంగా ఎస్సీ కార్పోరేషన్‌లో తీసుకున్నారు ఋణాలను మాఫీ చేసి, 28 మందికి పట్టాలు పంపిణీ చేస్తున్నాం అన్నారు. దక్కుతుంద న్నారు. మీరు అడగకపోయిన, మీకు సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, అటు వంటి ముఖ్యమంత్రిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలిని, ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ వీరి చలపతిరావు, ఎపిపి గాలిజ్యోతి, మండల కన్వీనర్ గందం వెంకటశేషయ్య, మండల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతి ప్రధానం

సీతారామపురం జనవరి 3 ప్రభాతవార్త సూపర్‌సిక్సర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు పిడుగు మురళీ నిర్వహించిన టోర్నమెంట్ బుధవారం ముగిసింది.స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ సమీప మైదానంలో నూతన సంవత్సరం సందర్భంగా ఈనెల 1 వ తేదిన ప్రారంభం అయిన క్రికెట్ టోర్నమెంట్ బుధవారంతో ముగిసింది.ఫైనల్ మ్యాచ్‌లో మండలంలోని సింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జట్టు విజేతగా నిలిచింది.రన్నర్‌అప్‌గా సీతారామపురం ప్రెండ్స్‌లెవెన్ జట్టు నిలిచింది.మొదటి బహుమతిగా టోర్నమెంట్ విజేతగా నిలిచిన సింగారెడ్డిపల్లి జట్టుకు 10,116లు మరియు కప్పును అందించగా రెండో బహుమతిగా సీతారామపురం ప్రెండ్స్‌లవెన్ జట్టుకు 5 వేల 116 నగదు బహుమతులు అందించారు. టిడిపి ప్రధానకార్యదర్శి పిడుగు రమేష్ మొదటి బహుమతి నగదును సింగారెడ్డిపల్లి ఎంపిటిసి చప్పిడి వెంకటమ్మ రెండోవ బహుమతి నగదు నిర్వాహకులకు అందించారు.

బ్లడ్ క్యాంపును విజయవంతం చేయండి

నెల్లూరు, జనవరి 3, ప్రభాతవార్త- వైద్యం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో ఈనెల 10వ తేదీన నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య పేర్కొన్నారు. బుధవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఆయన ఛాంబర్‌లో దర్గామిట్టలో ఉన్న ఏసీ ఎస్ఆర్‌లో జరిగే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసేందుకు వివిధ రక్తదాన సంస్థలైన రెడ్‌క్రాస్, నారాయణ, అపోలో, నోవా బ్లడ్ బ్యాంక్, జీజీహెచ్ ప్రతినిధులతో జన్ భగీరథ్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ నెల 19న విజయవాడలో జరిగే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహా విష్కరణ సందర్భంగా ఎనిమిదో తేదీ నుంచి 19వరకు అనేక ప్రజా ఉపయోగ కార్యక్రమాలు జరుగు తున్నాయన్నారు. ఈ తరుణంలో ఈ జిల్లాలో కూడా విరివిగా రక్తదాన శిబిరాలను నిర్వహించి, రక్తదాతల ద్వారా రక్తం సేకరించి, స్థితిలోనున్న రోగులను కాపాడుకోవాలని, రక్తదానం ప్రాణదానంతో సమానమని పెంచలయ్య అన్నారు. ప్రోత్సహించేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. అలాగే డివిజన్ కేంద్రాలైన ఆత్మకూరు, కందుకూరు, కావలిలో కూడా 10వ తేదీన రక్తదాన శిబిరాలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ షేక్ ఖాదర్ వలీ, డాక్టర్ బ్రిజిత, డాక్టర్ రమేష్, డాక్టర్ సుధీర్, డెమో బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట మీద నిలబెడే వ్యక్తి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

సీతారామపురం జనవరి 3 ప్రభా తవార్త పేదంటి పెద్దకొడుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.బుధ వారం సీతారామపురం మండల కేంద్రమైన ఎంపిడిఒ ఆపీస్ లో జరిగిన పెన్షన్ల పెంపు , నూతన పెన్షన్ల పంపిణీలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పా ల్గొన్నారు.ఈ సమావేశంలో తొలుత సిఎం జగన్ అవ్వాతాతలకు రాసిన లేఖను రాజగోపాల్‌రెడ్డి చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఆసరా కోసం ఎదురు చూసే అవ్వాతాతలకు సిఎం జగన్ అండగా నిలుస్తున్నారని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఒకరు చనిపోతే కాని మరొకరికి పెన్షన్ ఇచ్చేవారు కాదని అన్నారు. మహానేత వైఎస్ఆర్ అర్హులైన వారందరికి పెన్షన్ మంజూరు చేశారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి సంవత్సరానికి 250 రూపాయాలు పెంచుతు నేటికి మూడు వేలు అందించి మాటనిలబెట్టుకున్నారని అన్నారు. జగన్‌పాలనలో సచివాలయం వాలింటరీ వ్యవస్థలు అమ్మఒడి,డ్వాక్రా రుణమాపీ,చేయూత,రైతు భరోసా తదితర పథకాలు పెట్టి నేరుగా ప్రజల ఖాతాలో జమ చేస్తున్నారని అన్నారు.భూమిలేని పేదలకు పట్టాలు పంపీణి చేస్తున్నట్లు తెలిపారు. సీతారామపురం మండలంలోనే 3 వేల 439 మందికి పెన్షన్లు ఇస్తున్న ప్రభుత్వం వైఎస్ఆర్ ప్రభుత్వం అని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి,మాజీ జడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి,రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ పి.సి అల్లూరు రాజు, వైసిపి మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి,మాజీ ఎంపిపి నేలటూరు అబ్రహాం, వైస్ ఎంపిపి నేలటూరు సారమ్మ, ఇంచార్జి ఎంపిడిఒ భార్గవి, తహసిల్దారు సుధాకర్‌రావు, పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

కావలిలో గ్రంధి కాంస్య విగ్రహాన్ని స్వీయ నిధులతో ఏర్పాటు చేస్తా

గ్రంధి సంతాప సభలో కావ్య కృష్ణారెడ్డి

కావలి, జనవరి 3 ప్రభాతవార్త మాజీ మున్సిపల్ చైర్మన్, ఎయంసి చైర్మన్, టిడిపి నేత గ్రంధి యానాదిశెట్టి ఆపదలో వున్న వారికి అండగా నిలబడ్డారని అటువంటి మంచి వ్యక్తికి కాంస్య విగ్రహాన్ని తన స్వీయ నిధులతో కావలి పట్టణంలో కుటుంబ సభ్యులు కోరిన చోట ఏర్పాటు చేస్తానని కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టిడిపి నేత దగుమాటి వెంకట కృష్ణారెడ్డి హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. కావలి బృందావనం హౌసింగ్ కాలనీ కళ్యాణమండపంలో బుధవారం ఏర్పాటు చేసిన గ్రంధి సంతాప సభలో ఆయన పాల్గొన్నారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంధికి, ఆయనకు వున్న సన్నిహిత్యాన్ని సభ ముందుంచారు. కావలి అభివృద్ధికి చిరునామాగా గ్రంధి నిలిచారన్నారు. ఆయన పరిపాలనలో కావలి పట్టణం ఎంతో ప్రశాంతంగా వుండేదన్నారు. వ్యాపార వర్గాలకు అండగా వుంటూ ఏ కష్టం రాకుండా చూసుకునేవారన్నారు. హంగులు, ఆర్భాటాలకు తావులేకుండా ద్విచక్రవాహనంపై తిరుగుతూ ఎవరికి ఏ కష్టం వచ్చినా పరిష్కరించేవారన్నారు. పార్టీలకతీతంగా అందరి ఆదరాభిమానాలు, ఆప్యాయతలను చూర గొన్న వ్యక్తి గ్రంధి యానాదిశెట్టి అన్నారు. ఆయన ఎంతో మందిని రాజకీయాలలో పెంచిపోషించారన్నారు. అలాంటి ఉన్నతమైన విలువలు కల్గిన యానాదిశెట్టి కాంస్య విగ్రహాన్ని తన స్వీయ నిధులతో ఏర్పాటు చేస్తానన్నారు.

రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చిన ఘనత సియం జగన్‌దే

రావూరు,జనవరి 3 ప్రభాతవార్త రాష్ట్రంలోని ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నేరవేర్చిన ఘనత ముఖ్య మంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందని తిరుపతి జిల్లా వైయస్ఆర్‌సిపి అధ్యక్షు డు, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్,వెంకటగిరి నియోజ కవర్గ వైయస్ఆర్‌సిపి సమన్వ య కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అన్నారు.బుదవారం రావూరులోనిమండల ప్రజాపరిషత్ కార్యలయం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వైయస్ఆర్ ఫించన్‌లను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమయంలో ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికలలో అన్నిచేస్తామని ముఖ్య మంత్రి అయిన నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత ఏమి చేయలేదన్నారు.ప్రతి ఇంటికి ఉద్యోగం ఇస్తామని చెప్పిన చంద్రబాబు యంఎల్‌గా గెలవని కోడుకుకు మాత్రం మంత్రి పదవి అనే ఉద్యోగం ఇచ్చి ఆ ఉద్యోగంతో రాష్ట్రంలోని ప్రజలందరికి ఉద్యోగాలు ఇచ్చినట్లుగా చెప్పారన్నారు. 2019 ఎన్నికలలో గెలిస్తే రూ.2000 ఫించన్ ఇస్తాను అని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి అంటే ఎన్నికలకు రెం డునెలల ముందు పెంచన్‌ను చంద్రబాబు 2 వేలు చేసారన్నారు. అయితే జగన్‌మోహన్ రెడ్డి అనాడు ఫించన్‌ను రూ.3వేలు ఇస్తామని ప్రకటించి దశల వారిగా పెంచుతూ నేటి నుండి ఫించన్‌ను రూ.3 వేలు చేసినట్లు తెలిపారు.గతంలో ప్రభుత్వంలో ఫించన్‌లు రూ.400 కోట్లు అయితే ఈ ప్రభుత్వంలో ఫించన్‌లకు రూ.1900 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో రావూరు మండలంలో 5906 ఫించన్‌లు వుండగా ప్రస్తుతం పెంచిన ఫించన్‌లతో కలపి మొత్తం 6820 ఫించన్‌లు వున్నట్లు తెలిపారు. ఇందుకు నెలకు రూ. 2 కోట్ల 90 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలకు ఇన్ని సేవలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సి న అవసరం ఎంతైనా వుందని ఆయన తెలిపారు. అలాగే వెంకటగిరినియోజవకర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఎమ్మేల్యేగా ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. అంతకుముందు రావూరు మాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి శ్రీ పోతుకోండఅంకమ్మ తల్లి నూతన సంవత్స ర క్యాలెండర్‌ను ప్రసాదాలను ఆందజేశారు.ఈ కార్యక్రమంలో రావూరు సర్పంచ్‌భూపతి జయమ్మ, మాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి, మండల పార్టీ ఆధ్యక్షుడు పాపకన్ను దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు బత్తిన పట్టాభి రామి రెడ్డి,పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డి,జెసిఎస్ కన్వినర్ దందోలు నారాయణ రెడ్డి, వైస్ యంపీపీ పి. పెంచల రెడ్డి, నాయకులు నెల్లూరు శివకుమార్ రెడ్డి శ్రీకిరెడ్డి శశి రెడ్డి, కోప్పల లీలా మోహన్ రెడ్డి, కయ్యూరు మురళీమోహన్ రెడ్డి, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, డాక్టర్ ఖాధర్ భాషా,మాదమాల పిచ్చిరెడ్డి, దమ్మాయి రమణయ్య, పిట్టబోయిన వెంకటసు బ్బయ్య,, బోడ్డు మధుసూధన్ రెడ్డి, దుగ్గిరెడ్డి నారసింహా రెడ్డి,గడ్డంవెంకటరమణా రెడ్డి,కలు వాయి,సైదాపురం మండల పార్టీ ఆధ్యక్షులు మాకిరెడ్డి వెంకటక్రిష్ణా రెడ్డి, మన్నారపు రవికుమార్, రావూ రు,కలు వాయి,సైదాపురం మండ లాలకుచెందిన వైసిపి నాయకులు,గ్రామ సర్పంచ్‌లు,యంపీటీసిలు, ఫించ న్‌దారు లు, రావూరు, కలువాయి,సైదాపురం యంపీడీఓలు అప్పాజీ, గోవర్ధన్, మీసాల వెంకటేశ్వర్లు వున్నారు.

గోనుపల్లిలో రవీంద్రా రెడ్డిచే వైయస్ఆర్ ఫించన్‌ల పంపిణీ

గోనుపల్లి(రావూరు),జనవరి 3ప్రభాతవార్త మండలంలోని గోనుపల్లి సచివాయం పరిధిలో కొత్తగా మంజూరైన ఫించన్‌లు,పెంచిన రూ.3వేల ఫించన్‌లనుసంబంధిత లబ్ధీదారులకు బుదవారం పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డి, సర్పంచ్‌గోతాటి నారాయణమ్మ, మాజీ సర్పంచ్ నెల్లూరు శివకుమార్ రెడ్డిలతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీంద్రా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకుఫించన్ దారులకు ఈ నెల నుండి రూ. 3 వేల ఫించన్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. అనేక ప్రజా అభివృద్ధికార్యక్రమాలు చేస్తున్న ముఖ్యంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని తిరిగి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకు లు,సచివాలయం సిబ్బంది, ఫించన్ లబ్ధీదారులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే 193వ జయంతి

నెల్లూరు టౌన్, జనవరి 3, ప్రభాతవార్త సీమాంధ్ర బీసీ, సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉల్లి పాయల శంకరయ్య ఆధ్వర్యంలో బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ కార్యాలయం నందు మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శంకరయ్య పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరు పుకున్నారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లా డుతూ దేశంలో కుల, మత, కక్షలకు వ్యతిరేకంగా ఉద్యమించిన ఆధునిక సమాజ దార్శనికురాలు సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. బహుజనులను బానిసత్వం నుంచి విముక్తి చేసేందుకు సమాజానికి జ్ఞాన బోధ చేసి బహుజన సమాజ స్థాపిస్తికురాలు అయ్యారని అన్నారు. సావిత్రి బాయి పూలే 1831 జనవరి 3వ తేదీన మహారాష్ట్రలోని సతారా జిల్లా నాయ్గావ్లో జన్మించారని అన్నారు. ఆమె తల్లిదండ్రులు లక్ష్మీ బాయి ఖండోజి పూలు అమ్మే మాలి కులంలో జన్మించిన సావిత్రిబాయికి పెళ్ళయ్యే నాటికి నిరక్షరాస్యులు. ఆమెకు 1840వ సంవత్సరంలో జ్యోతిరావు పూలేతో 9వ ఏట వివాహం జరిగింది. ఆమెకు చదువుపై గల ఆసక్తిని జ్యోతిరావుపూలే గమణించి ఆమె విద్యాబోధన చేశారన్నారు. బహుజనులకు విద్య నేర్పేందుకు అగ్రవర్ణాల ఉపాధ్యాయులు నిరాకరించడంతో బహుజనులకు స్వయంగా విద్య నేర్పేందుకు బోధనలో అపారమైన అనుభవాన్ని ఆమె గడించారని, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అనే నినాదంతో బహుజన బలాల్లో విద్య పట్ల ఆసక్తి పెంపొందించారని బాలికల్లో నిర్లక్షరాస్యత నిర్మూలనకు 1883వ సంవత్సరంలో పూనేలోని బుధవారపుపేటలో 9 మంది బాలికలతో ప్రత్యేక పాఠశాలను ప్రారంభించారన్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఏటా జనవరి 3వ తేదీన సావిత్రిబాయి పూలే మహిళ ఉపాధ్యాయదినోత్స వం నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు ఘనంగా సన్మానించాలని శంకరయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ ఉమామహేశ్వరి, ఎస్.సునీత, ఏ.మురళి, వి.శ్రీనివాసులు, ఓ.మాధవరాజు, కే.దయాకర్‌యాదవ్, ఎస్.చంద్ర, కే.జయరామరాజు, కే.సునీల్, బీసీ బ్రహ్మయ్య, ఎస్‌కే భాష, జి.వెంగబాబు, ఎస్.మధు పాల్గొన్నారు.

కావలి మంచి రాజకీయ నాయకుడ్ని కోల్పోవడం బాధాకరం

కావలి, జనవరి 3 ప్రభాతవార్త కావలి ప్రాంతం ఓ మంచి రాజకీయ నాయ కుడిని, ప్రజా సేవకుడు గ్రంధి యానాదిశెట్టిని కోల్పోవడం ఎంతో బాధాకరమని రాజ్య సభ సభ్యులు, మాజీ ఎమ్మె ల్యే బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు తెలిపారు. బృందావనం హౌసింగ్ కాలనీ కళ్యాణ మండ పంలో గ్రంధి సంతాప సభలో వారు పాల్గొన్నారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో వున్న సన్నిహిత సంబంధాల్ని ఇద్దరు నెమరువేసుకున్నారు. ఆయన గుర్తుగా పలు వాటికి ఆయన పేరు పెడతామని తెలిపారు. ఆయన మంచితనాన్ని, సేవాతత్పరతను కొనియాడారు. వారి వెంట వైసిపి నేతలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అక్షింతల శోభాయాత్ర

కోవూరు, జనవరి 3 ప్రభాతవార్త : అయోధ్య నుంచి కోవూరులోని కోదండరామస్వామి ఆల యానికి వచ్చిన అయోధ్య శ్రీరామ అక్షింతలను బుధవారం సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చ కు లు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో నిర్వ హిం చారు. మంగళవాయిద్యాలతో కోలాటం, తదితర సంఘీత కార్యక్రమాలతో ఈ అక్షింతల శోభా యాత్ర స్థానిక రామాలయం ప్రాంతం నుంచి కోవూరు పురవీధుల మీదుగా శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు, బీజేపీ నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రంధి యానాదిశెట్టి రాజకీయ లెజండ్

కావలి, జనవరి 3 ప్రభాతవార్త కావలి రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలుస్తూ రాజకీయ లెజండ్‌గా పేరు తెచ్చుకున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. కావలి బృందావనం హౌసింగ్ కాలనీ కళ్యాణమండపంలో బుధవారం జరిగిన గ్రంధి సంతాప సభలో ఆయన పాల్గొన్నారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడారు. కావలి రాజకీయాలను శాసించే వ్యక్తిగా గ్రంధి ఎదిగారన్నారు. అందరివాడుగా మన్ననలు పొందా డన్నారు. ఆయన ఆశయాల్ని కొనసాగించాలన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు తన సందేశం ద్వారా గ్రంధి గొప్పతనాన్ని కొనియాడటం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి నేత కావ్య కృష్ణారెడ్డి, చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, గ్రంధి కుమార్తె పోతుగంటి అలేఖ్య, టిడిపి నేతలు పాల్గొన్నారు.

గ్రంధి మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు

కావలి, జనవరి 3 ప్రభాతవార్త కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ఎయంసి చైర్మన్, వైశ్య నేత, టిడిపి నేత గ్రంధి యానాదిశెట్టి మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని మాజీ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. కావలి బృందావనం కాలనీ కళ్యాణమండపంలో బుధవారం జరిగిన గ్రంధి సంతాప సభలో ఆయన పాల్గొన్నారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజకీయంగా గ్రంధికి ఎంతో మంచిపేరు వుందన్నారు. ఆయన, ఆయన కుమార్తెలు మున్సి పల్ చైర్మన్లుగా రాణించి ఆ పదవులకు వన్నెతెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పనబాక లక్ష్మి, మాజీ జెడ్పీ చైర్మన్ చెంచలబాబుయాదవ్, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దూండి రాకేష్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, టిడిపి వైశ్య నేత సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి నేత కావ్య కృష్ణారెడ్డి, టిడిపి వైశ్య నేతలు,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రంధికి నివాళులర్పించారు.

పలువురు ప్రముఖుల నివాళులు...గ్రంధి మృతికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, మాజీ ఎయంసి చైర్మన్ దేవరాల సుబ్రమణ్యాదవ్, పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పారిశ్రామికవేత్త పసుపులేటి సుధాకర్, వివిధ సంఘాల గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికు మార్, విశ్వోదయ విద్యాసంస్థల రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి,ప్రాసప్రవీణ అన్నదాత మణి, బృందావనం హౌసింగ్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరాంమాల్యాద్రి,మాజీ కౌన్సిలర్లు,పట్టణ ప్రముఖులు నివాళు లర్పించారు.

ప్రతి ఇంటా ముందస్తు సంక్రాంతి

మర్రిపాడు ,జనవరి3,ప్రభాతవార్త : రాష్ట్ర ము ఖ్యమంత్రి వైఎస్‌జగన్మో హన్‌రెడ్డి ప్రతి పేద వాడికి అందజేస్తున్న సామాజిక పింఛను నగదు పెంచి అంద జేస్తుండడంతో ప్రతి ఇంట ముం దస్తు సంక్రాంతి పండుగ వచ్చిందని ఆత్మకూ రు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రె డ్డిపే ర్కొన్నారు. బు ధవారం వైసిపి పించను కానుక 3వేలరూ పా యలను పెంపు ఉత్స వాల్లో భాగంగా మండల కేంద్రమైన మర్రిపాడులో నిర్వహించిన కార్యక్ర మానికి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత స్రీ విద్యకోసం, అభ్యున్నతికోసం కృషి చేసిన సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ ప్రజాసంకల్ప పాదయాత్రలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించినప్రతి హామీని నెరవేర్చారని, అం దులో భాగంగా పించను నగదును పెంచుకుంటూ పోతూ జనవరి నెల నుండి 3వేలు పించను అంద జేస్తున్నారని, సామాజిక పించన్లు అందుకుంటున్న ప్రతి ఒక్కరికిమరింత ఆర్థికభరోసా లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వం ప్రతి నెల 1వ తేదీ వాలంటీర్లు ఇంటికి వచ్చి పించను అందజేయడం జరుగుతుందని ఈనెల పెరిగిన పించను అందజేసి లబ్ధిదారుల కళ్ళలో ఆనందం చూసేందుకే ఇలా కార య్రక్రమాన్ని ఏర్పాటు చేసి వారికి అందజేశామన్నారు. పించను నగదుతోపాటు పించను తీసుకుంటున్న లబ్ధిదారుల సంఖ్య కూడా పెరిగిన విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. మన జిల్లాలో ఈ ఒక్క నెలలో నే 4408 పించన్లు మంజూరు కాగా అందులో మర్రిపాడు మండలంలో 84నూతన పించన్లు మంజూరు కావడం జరిగిందన్నారు. అర్హతే ప్రామాణికంగా పించను అందచేసే విధానం ఇంటికి అందజేసే పద్ధతి, ప్రభుత్వం అందజేసిన ప్రతిరూపాయి నేరుగా వారి ఖాతాల్లోకి చేరే పద్ధతులను దేశంలో మరే రాష్ట్రం లోను మరే ముఖ్యమంత్రి అమలు చేయలేదని ఒక్క మన రాష్ట్రంలోనే మన ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఈ కార్యక్రమాలను నెరవేర్చారన్నారు. ఇలాంటి వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పాలనను ప్రతిపక్ష పార్టీలు తీవ్ర విమర్శలు చేశారని,ముఖ్యంగా వాలంటీర్ల వ్యవస్థపై అర్థం లేని ఆరోపణలెన్నో చేశారన్నారు. గత ప్రభుత్వ పాలనకు ప్రస్తుత సంక్షేమ ప్రభుత్వానికి తేడాను ప్రజలే గమనించాలని, రానున్న మూడు నెలల్లో ఎన్నికలు జరుగుతున్నందున ప్రతి ఒక్కరూ ఆలోచించి తమకు ఏప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తుందో ఆలోచించి వారిని కొనసాగించాలన్నారు. తమ కుటుంబం 40 ఏళ్ళుగా ఆత్మకూరు నియోజకవర్గంలోనే ఉందని తన తండ్రి పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, డిగ్రీ కళాశాల ఏర్పాటు జవహర్ నవోదయ విద్యాలయం కోసం సొంత స్థలాన్ని అందజేశారని జవహర్ నవోదయ విద్యాలయంలో చదివిన వారిలోఎంతోమంది ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు , డాక్టర్లు, అయ్యారన్నారు. అప్పట్లో రోడ్ల వసతిసక్రమంగా కోట్లాది రూపాయలతో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేశారని , అభివృద్ధి , సంక్షేమం కోసం కృషి చేశారన్నారు. మన నియోజకవర్గానికి కూతవేటు దూరంలో ఉన్న బద్వేల్ వద్ద ఏర్పాటు చేసిన సింధూరి ఫైవుడ్ పార్కు వలన నియోజకవర్గ రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆ పరిశ్రమకు జామాయిల్ ఎంతో అవసరపడుతుందని మన ప్రాంత రైతులు ఈ పరిశ్రమను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులను కూడా ఈ విషయమై ప్రోత్సహించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుం టామన్నారు. రాష్ట్రంలో ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మళ్ళీ ప్రభుత్వం రావాలని , రాష్ట్రం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వివరించాలని ప్రచార బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాల్సిన సమయం వచ్చిందని జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం-2ను సద్వినియోగం చేసుకోండి

నెల్లూరు కార్పొరేషన్,జనవరి3,ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రెండోవిడత కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ అదనపు కమిషన్ శర్మద తెలిపారు.స్థానిక చాకలివీధి,జనార్ధన్ రెడ్డికాలనీ,కోటమిట్ట,మల్లి ఖార్జునపురం, రామచంద్రాపురం,రామమూర్తినగర్,ఆకుతోట,చంద్రమౌళీనగర్,అల్లీపురం ఆరోగ్య కేంద్రాల్లో ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రామ్-2 వైద్య శిబిరాలను అదనపు కమిషనర్ బుధవారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్‌మాట్లడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమ పర్యవేక్షణకై నగరపాలక సంస్థ అధికారులతో ప్రత్యేక బృందాలుగా సిద్ధం చేశామని తెలిపారు.సమీప పట్టణ ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించే తేదీలను ప్రజలకు తెలియజేసి,వైద్య సేవలు అవసరమైన వారు శిబిరానికి వచ్చేలా అన్ని చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ ఆదేశించారు.శిబిరాల్లో రిజిస్ట్రేషన్ కౌంటర్,హెల్ప్‌డెస్క్,లాబ్ టెస్టింగ్ కౌంటర్,స్పాట్‌సర్వే కౌంటర్ల నిర్వహణను పరిశీలించి వైద్య సేవలు పొందుతున్న వారి సమగ్ర వివరాలను పొందుపరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు వాలంటీర్లు,సచివాలయ కార్యదర్శులు,వార్డు హెల్త్ కార్యదర్శులు, మెడికల్ అధికారులు,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పెండింగ్ పనులన్నింటిని పూర్తి చేస్తాం



నెల్లూరు సిటీ, జనవరి 3, ప్రభాతవార్త నెల్లూరు సిటీ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి కార్యక్ర మాలు అన్నింటిని త్వరితగతిన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. నెల్లూరు నగరంలోని 46వ డివిజన్ బృందావనంలో తిరుపూర్ కాటన్ బజార్ నుంచి మెడ్ బజార్ వరకు రూ.37 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనిల్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 45,46వ డివిన్లు పొగతోట, బృందావనం ప్రాంతాలకు సంబంధించి న్యూటాకీస్, విజయ మహల్ గేటు, నండే మార్కెట్ రోడ్లు, బృందావనంలోని రోడ్లు అన్నింటిని మరో నెల రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. బృందావనంలో రోడ్లు, డ్రెయిన్లు పనులను ప్రజలకు ఇబ్బందులు లేకుండా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ వేలూరు మహేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ వేమిరెడ్డికి పలువురి అభినందన

నెల్లూరు సిటీ, జనవరి 3, ప్రభాతవార్త రాజ్యసభ సభ్యులు,జిల్లా పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా నెల్లూరు నగరంలోని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో పలువురు అభిమానులు, ప్రముఖులు ఎంపీని కలిసి పుష్పగుచ్చాలు, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సుళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఏపీ స్టేట్ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి, పార్టీ జిల్లా ట్రెజరర్ రవీందర్‌రెడ్డి, యువ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి తదితర ముఖ్య నాయకులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

జ్యోతిరావుపూలే దంపతులకు ఘననివాళి

నెల్లూరు టౌన్, జనవరి 3, ప్రభాతవార్త సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడు కలను పురస్కరించుకుని చేతి వృత్తుల సమ స్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మన్నారు భా స్కరయ్య తదితర నాయకులు జ్యోతిరావు పూలే దంపతులకు ఘనంగా నివాళుల ర్పిం చారు. నెల్లూరు నగరంలోని మినీ బైపాస్‌లో ఉన్న జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహం వద్దకు బుధవారం ఉదయం వివిధ సంఘాల నాయకులు చేరుకొని విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రంలోని సతారా జిల్లా నయిగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3వ తేదీన లక్ష్మీబాయి కండోజీలకు సావిత్రిబాయి పూలే జ న్మించారని, బాల్య వివాహాలకు ప్రధాన్యత ఉన్న రోజులలో 9 సంవత్స రాలలోనే చదువుకునే రోజులలోనే 13 సంవత్సరాల వయస్సు గల జ్యోతిరావుపూలేతో వివాహం జరిగిందని అన్నారు. ప్రాధమిక విద్యను కూ డా జ్యోతిరావుపూలే దగ్గరనే సావిత్రిబాయి పూలే నేర్చుకుందని, తరువాత ఉపాధ్యాయ శిక్షణ పొంది 1848 సంవత్సరంలో జ్యోతిబా సహకారంతో మొట్టమొదటి భారతదేశంలో బాలికల పాఠశాలను షేక్ ఫాతిమాతో కలిసి ప్రారంభించారన్నారు. సనాతన సాంప్రదాయాల వాదుల వలన అవమానాలను అవహేళనను భరించి ధైర్యంగా ఎదిరించి జ్ఞాన వెలుగులను పంచిపెట్టిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 193వ జయంతిని జరుపుకోవడం చాలా గర్వంగా ఉందని ఆయన అన్నారు. ఈ సంద్భంగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ మాట్లాడుతూ సావిత్రి పూలే, మహాత్మజ్యోతిఅవుపూలే చదువుతోనే సమాజంలో మార్పు తీసుకురావచ్చని గ్రహించిన వారు బాలికలకు బలహీన వర్గాల ప్రజానీకానికి చదువును అందించే దానికోసం సమాజంలో అనేక